

# మనం

చిత్తూరు | తిరుపతి

4 పేజీలు

గురువారం 27, మార్చి 2025




# రాష్ట్ర సచివాలయంలో 2 వ రోజు కలెక్టర్ల సమావేశం






**ప్రారంభంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ.....**

(చిత్తూరు,మార్చ్26,మనం న్యూస్): రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా జిల్లా అభివృద్ధి ప్రణాళికల పై రాష్ట్రస్థాయిలో చర్చిస్తున్నాముచ దాదాపు 30 ఏళ్ల క్రితం నేను టూరిజాన్ని ప్రోత్సహించేందుకు ప్రయత్నిస్తుంటే ప్రతిపక్ష సభ్యులు అడ్డు పడుతుంటే అప్పుడు నేను కమ్యునిజం లేదు, క్యాపిటలిజం లేదు, సోషలిజం లేదు, భవిష్యత్తు అంతా టూరిజానిదే అని అన్నప్పుడు కమ్యునిస్టులు నాపై విరుచుపడారు. పేదరికి నిర్మూలనకు సంపదను సృష్టించే టూరిజం తదితర అంశాలకే భవిష్యత్తు అంతా ప్రధాన్యత నిస్తుందని, భౌతిక వాదమే వస్తుందని అన్నాను. దాదాపు 30 ఏళ్ల తదుపరి నిన్న మంగళవారం తెలంగాణా బడ్జెట్ సమావేశాల సందర్భంగా తెలంగాణా శాసన సభ్యలో సిపిఐ సభ్యులు ఇదే అంశాన్ని ప్రసావిస్తూ, పైసా ఖర్చు లేనిది టూరిజమే నని రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి పర్చాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు 30 ఏళ్ల క్రితం అంటే అందరికీ కోపం వచ్చిందని సిపిఐ శాసన సభ్యులు ఉటంకించారన్నారు. తెలంగాణాలో అనేక పర్యాటక ప్రాంతాల ఉన్నాయి, వాటి అభివృద్ధిపై శ్రద్ధ పెట్టాలన ఆయన కోరారు. నేను 30 సంవత్సరాల క్రితం అన్న విషయాన్ని అర్థం చేసుకోవడానికి ఇంత కాలం పట్టింది. కాబట్టి నేను చెప్పేదంతా జిల్లా కలెక్టర్లు అందరూ అర్థం చేస్తుకుని క్షేత్ర స్థాయిలో రియల్ టైమ్ లో అమలు పరిస్తే మంచి ఫలితాలు ఉంటాయి. మన రాష్ట్రంలో ఐదు జోన్ లు ఉన్నాయి. జోన్-1 లో విశాఖపట్నం, జోన్-2 లో రాజమండ్రి, జోన్-3 లో రాజదాని అమరావతి, జోన్-4 లో తిరుపతి మరియు జోన్-5 లో అనంతపురం పవర్ హబ్ లుగా ఉన్నాయి. ఆ పవర్ హబ్ల ఆధారంగా ఆయా జోన్లలోని అన్ని జిల్లాలను అభివృద్ధి పర్చే విధంగా జిల్లా కలెక్టర్లు జిల్లా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి అమలు పరిస్తే రాష్ట్ర భవిష్యత్తు ఎంతో ఉజ్వలంగా ఉంటుంది. ప్రతి జోన్కు ఒక సీనియర్ అధికారిని ఇన్ చార్జిగా ఉంచాము, ప్రతి జిల్లాకు ఇన్ చార్జి మంత్రి కూడా ఉన్నాడు. వీరందరూ కలిసి ఆయన జిల్లాలను, ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధ పర్చాలో సమగ్రంగా చర్చించి క్షేత్ర స్థాయిలో తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది. గ్రామాల్లోని వాస్తవ విషయాలను తెలుసుకుని అందుకు తగ్గట్టుగా అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికలను రూపొందించే విధంగా మరియు గ్రామాల్లోని సమస్యలను తెలుసుకుని వాటిని రియల్ టైమ్ లో పరిష్కరించేందుకై వచ్చే మాసం నుండి సీనియర్ అధికారులు అంతా గ్రామాల్లో మూడు నాలుగు రోజులు పృటించాలని నేడు ప్రకటించనున్నాము.

# తల్లిదండ్రులే నాకు స్ఫూర్తి..
# పేదరికం లేని సమాజమే సీఎం చంద్రబాబు లక్ష్యం





**టెక్నాలజీని విధ్వంసానికి వాడకండి**

**దేవాన్ష్ లాగే తక్కువ స్క్రీన్ టైమింగ్ పాటించండి**

**సైన్స్ అండ్ టెక్నాలజీలతో భారత్ గ్లోబల్ లీడర్ గా ఎదగాలి**

**అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ విద్యార్థులతో నారా భువనేశ్వరి**

కుప్పం, మార్చి26 మనం న్యూస్: ప్రతి ఒక్కరికి అందుబాటులోకి వస్తున్న టెక్నాలజీని వ్యక్తిత్వ వికాసానికి వాడుకోవాలే గానీ విధ్వంసానికి కాదని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. డిజిటల్ యుగంలో టెక్నాలజీని వాడుకోవడం తెలియక కొంతమంది యువత దుర్వినియోగం చేస్తోందని, ఇది వారి భవిష్యత్తును కాలరాస్తోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. మొబైల్ ఫోన్లు, గాడ్జెట్లను ఎంతమేరకు వాడుకోవాలో అందరూ తెలుసుకోవాలని అన్నారు. కుప్పంలోని అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ను నారా భువనేశ్వరి సందర్శించారు. విద్యార్థులనుద్దేశించి ఆమె మాట్లాడారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, అందరూ బాగా చదువుకొని దేశానికి గర్వకారణంగా మారాలని అన్నారు. విద్యార్థులకు చదువే ప్రథమ ప్రాధాన్యత కావాలని, అతిగా ఫోన్ల వాడకం , అధిక సమయం స్క్రీన్ చూడడం విద్యపైన ఉండాల్సిన వారి దృష్టిని మరల్చుతుందని అన్నారు. ఈ విషయంలో విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని, తమ మనవడు దేవాన్ష్ కూడా టెక్నాలజీని ఎంతమేరకు నేర్చుకోవాలో అంత మేరకు మాత్రమే ఫోన్లు, గాడ్జెట్లు వాడతాడని, అధిక సమయం స్క్రీన్ మీద గడపడం ఉండదని అన్నారు. ఓ తల్లిగా చెబుతున్నానని , టెక్నాలజీని వ్యక్తిత్వ వికాసానికి మాత్రమే వాడుకోవాలని నారా భువనేశ్వరి సూచించారు.

**విద్య, పరిశోధనలకు అధిక ప్రాధాన్యత**

విజ్ఞానంతో నడిచే ఆర్థిక వ్యవస్థ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడూ కోరుకుంటారు. సామాజిక, ఆర్థిక ప్రగతికి విద్య చాలా కీలకమని ఆయన భావిస్తారు. విద్య, పరిశోధనలు దేశ ప్రగతికి కీలకం కాబట్టి తన పాలనలో సైతం విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. విద్యార్థుల్లో సైంటిఫిక్ టెంపర్ ఎప్పుడూ ఉండాలని చంద్రబాబు కోరుకుంటారు. అందుకనే శాస్త్రీయ అవగాహనను పెంచే సంస్థ అయిన అగస్త్య ఇంటర్నేషనల్ పౌండేషన్ కు 1999లో 172 ఎకరాలు కేటాయించారు. దీని కారణంగా ఎటువంటి ఫలితాలు వస్తున్నాయో ఇప్పుడు చూస్తున్నాం. ప్రపంచంలో జనభాలో రెండో స్థానంలో ఉన్న మన దేశం సైన్స్ అండ్ టెక్నాలజీలో 53వ స్థానంలో ఉంది. 2023లో సైన్స్ అండ్ టెక్నాలజీలో పేటేంట్లు పొందడంతో భారత్ ఆరో స్థానంలో ఉంది. త్వరలోనే మన దేశం గ్లోబల్ లీడర్ గా ఎదగాలి. సైన్స్ రంగంలో పరిశోధనలకు ఎక్కువ నిధులు కేటాయించాలి. సైంటిఫిక్ టెంపర్ ను విద్యార్థుల్లో పెంచడం కోసం తన మద్దతు పూర్తిస్థాయిలో ఉంటుంది.

**నిత్యం ప్రజా సేవలోనే**

ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి ప్రజలే కుటుంబసభ్యులు. ఆయన నిత్యం ప్రజల గురించే ఆలోచిస్తారు. ఏపీని నెంబర్ వన్ స్టేట్ చేయాలని, పేదరికం లేని సమాజం స్థాపించాలని ఆయన అనునిత్యం తపిస్తారు. స్వర్ణాంధ్ర - విజన్ 2047 లక్ష్యంగా ఆయన పనిచేస్తున్నారు. చంద్రబాబు గారు క్రమశిక్షణ కలిగిన వ్యక్తి . ఒక్కోసారి ఆయన రాత్రి 12 గంటల వరకూ పనిచేస్తారు. అయినా ఉదయం నాలుగు గంటలకే నిద్రలేచి యోగా చేస్తారు. నాకు చిన్న వయసులోనే వివాహమైంది. రాజకీయాల గురించి అప్పట్లో నాకు తెలీదు. నేను హెరిటేజ్ వ్యవహారాలు, ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చూసుకునేదాన్ని. చల్లపల్లిలోని ఎన్టీఆర్ మోడల్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచారు. వారిని చూస్తే నాకు గర్వంగా అనిపిస్తుంది. యువత బాగా చదువుకోవాలి. ఉన్నతమైన లక్ష్యాలు పెట్టుకుని వాటిని సాధించాలి. టెక్నాలజీ మీద అవగాహన పెంచుకోవాలి. యువత క్రమశిక్షణతో మెలుగుతూ చదువుపై దృష్టి పెడితే అద్భుత ఫలితాలు సాధించవచ్చు.

**తల్లిదండ్రులే నాకు స్ఫూర్తి**

నా తల్లిదండ్రులే నాకు స్ఫూర్తి. మా నాన్నగారు ఎంతో కష్టపడి పైకి వచ్చారు. చిన్న వయసులో ఇంటింటికీ వెళ్లి పాలు అమ్మేవారు. ఆ తర్వాత స్కూల్ కి వెళ్లి చదువుకునే వారు. కుటుంబం కోసం ఆయన పడిన కష్టం మేము కళ్లారా చూశాం. షూటింగులతో బిజీగా ఉండటం వల్ల మేము ఆయన్ని చాలా రోజులు చూసేవాళ్లం కాదు. మేము నిద్రపోయినప్పుడు వచ్చేవాళ్లు... లేచేప్పటికి వెళ్లిపోయేవాళ్లు. మా తల్లిదండ్రులు మమ్మల్ని చాలా పద్ధతిగా పెంచారు . ఇంటికి వచ్చే అతిధులను ఎలా గౌరవించాలో మా అమ్మగారు మా అందరికీ చెప్పేవారని నారా భువనేశ్వరి అన్నారు. అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ లో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి నారా భువనేశ్వరి భోజనం చేశారు.

# వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టండి: మేయర్ డాక్టర్ శిరీష

**చలివేంద్రాలు ఏర్పాటు చేయండి: కమిషనర్ ఎన్.మౌర్య**





వేసవి కాలంలో నగర ప్రజలకు త్రాగునీటి ఎద్దడి రాకుండా, ఎండ నుండి ఉపశమనం కలిగేలా తగు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష అధికారులను ఆదేశించారు. వేసవి నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం అన్ని విభాగాల అధికారులతో మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా విభాగాల ఆధ్వర్యంలో చేపట్టనున్న ప్రత్యామ్నాయ ఏర్పాట్లను వివరించారు. నగరంలో ప్రజలకు ఇబ్బందులు త్రాగునీరు సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ముందస్తుగా నీటి ట్యాంకులు ఏర్పాటు చేయాలని, వేసవిలో వచ్చే సీజనల్ వ్యాదులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వడ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్య సిబ్బందికి ఎండల వలన ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. పలు చోట్ల నీరు వృధాగా పోతున్నదని అరికట్టాలని అధికారులను ఆదేశించారు. త్రాగునీరు కలుషితం కాకుండా చూడాలని అన్నారు. వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో ప్రైవేట్ నీటి ట్యాంకర్ల యాజమానుల సమావేశం ఏర్పాటు చేసి ఒకే ధరకు నీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ తిరుపతి నగరానికి పెద్ద సంఖ్యలో యాత్రికులు వస్తుంటారని వారు ఎండల బారిన పడకుండా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రధాన కూడళ్లలో చలువ పందిళ్ళు, గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య సిబ్బంది పనివేళల్లో మార్పులు చేశామని, మస్టర్ పాయింట్ల వద్ద త్రాగునీరు, %శీతం% పాకెట్లు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. ఎండ వేడిమి నుండి తట్టుకునేలా తగు చర్యలు చేయాలని హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు. ఎక్కడా మురుగునీరు నిలకుండా, దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు.

ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డీసీపీ మహాపాత్ర, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, మేనేజర్ హాసీమ్, డి.ఈ.లు, తదితరులు ఉన్నారు.



## టీటీడీకి రూ.1.01 కోట్లు విరాళం

తిరుమల,మార్చి26,మనం న్యూస్:రాజమహేంద్రవరానికి చెందిన తిరుమల విద్యా సంస్థల చైర్మన్ శ్రీ నున్న తిరుమలరావు, శ్రీమతి నున్న సరోజినిదేవి దంపతులు శ్రీవేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు బుధవారం రూ.1,01,11,111/- విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకులు మండపంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు. ఈ సందర్భంగా దాతలను చైర్మన్, అదనపు ఈవో అభినందించారు.



## స్విమ్స్ కార్మికులకు వేతనాలు పెంచాలి కార్మికులపై వివక్ష వీడాలి

**సీఐటీయు**

**టీటీడీ పరిపాలన భవనం ముందు స్విమ్స్ కార్మికుల భారీ ధర్నాలో కందారపు మురళి డిమాండ్**

తిరుపతి,మార్చి 26,మనం న్యూస్:స్విమ్స్ కార్మికుల కు వేతనాలు పెంచాలని, సమస్యలు పరిష్కారం చేయాలని బుధవారం ఉదయం స్విమ్స్ ఆసుపత్రి నుండి కార్మికులు ప్రదర్శనగా టీటీడీ పరిపాలన భవనం వద్దకు చేరుకుని అక్కడ ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం టీటీడీ జేఈవో వీరబ్రహ్మం కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ స్విమ్స్ ఆస్పత్రి ఏర్పడినప్పటి నుండి నేటి వరకు పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచటం లేదని, సమస్యలు పరిష్కారం కావడం లేదని ప్రభుత్వాలు మారుతున్నా, అధికారులు మారుతున్నా, కార్మికుల జీవితాలు వారి తలరాతలు మాత్రం మారడం లేదని అన్నారు. గతంలో స్విమ్స్ ఏర్పడినప్పుడు ఉద్యోగాల్లో వార్డు బాయులుగా చేరిన వీరిని శానిటేషన్ కార్మికులుగా పేరు మార్చడం వల్ల వీరికి శాపంగా మారిందని అధికారులు చేసిన తప్పులకు కార్మికులు బలవుతున్నారని అన్నారు. శానిటేషన్ పేరు పెట్టడంతో మిగిలిన విభాగాల వారికి అన్ని రకాల సౌకర్యాలు వర్తిస్తున్నాయని జీతాలు పెరుగుతున్నాయని, వీరికి మాత్రం ఎటువంటి సౌకర్యాలు వర్తించటం లేదని చాలీచాలని జీతాలతో కాలం వెళ్ళదీయాల్సి వస్తుందని అన్నారు. అధికారులు చేసిన తప్పులను అధికారులే సరిదిద్దుకోవాలని వీరికి శానిటేషన్ పేరు తీసి వార్డ్ బాయ్స్ గా మార్చాలని డిమాండ్ చేశారు. గతంలో

5లో



## రాంచరణ్ పుట్టిన రోజు సందర్భంగా పూరి ఆర్ట్స్ ఆధ్వర్యంలో విస్తరాకులతో చిత్రం

కుప్పం మార్చి 26 మనం న్యూస్: రాంచరణ్ పుట్టిన రోజుసందర్భంగా కుప్పం చిత్ర కళాకారుడు పురుషోత్తం (పూరి ఆర్ట్స్) వినూత్నం గా విస్తర ఆకులపై రామచరణ్ పెయిటింగ్ అద్భుతంగా వేసాడు , పుట్టినరోజు సందర్భంగా రాంచరణ్ గారికి మరియు ఫ్యాన్స్ కి ఈ చిత్రం అంకితం చేస్తునట్లు పురుషోత్తం తెలియజేశారు , ఇప్పుడు సోషల్ మీడియా లో ఈ చిత్రాన్ని రాంచరణ్ ఫాన్స్ షేర్లు చేస్తూ అభినందిస్తున్నారు , వీడియో వైరల్ గా మారింది



## శ్రీ కోదండ రామస్వామివారికి రాగి ఆభరణాలు బహూకరణ

తిరుపతి(టీటీడి),మార్చి26,మనం న్యూస్: తిరుపతి శ్రీ కోదండ రామస్వామివారికి రూ.4.10 లక్షల విలువైన బంగారు పూత వేసిన రాగి ఆభరణాలను బుధవారం చెన్నైకి చెందిన శ్రీధర్ మరియు వారి కుటుంబ సభ్యులు కానుకగా సమర్పించారు. ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్నకు వీటిని అందించారు. బహుకరించిన వాటిలో ఉత్సవమూర్తులకు అలంకరించే ఆరు హస్త కవచాలు, ఆరు పాద కవచాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించండి..

**ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



(చిత్తూరు,మార్చ్26,మనం న్యూస్) : ప్రజా సమస్యలను సంబంధిత అధికారులు వేగంగా పరిష్కరించాలని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆదేశించారు. బుధవారం చిత్తూరు లక్ష్మీ నగర్ కాలనీలోని శాసనసభ్యుల వారి కార్యాలయం "ప్రజా దర్బార్లో" ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను సానుకూలంగా విన్నారు. పలు సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి గారి ఆదేశాలతో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందన్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను సంబంధిత అధికారులకు పంపించడం జరుగుతుందని.. సమస్య తీవ్రతను బట్టి అధికారులు వేగంగా స్పందించి పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. నీటి సరఫరా, వీధిలైట్లు, పారిశుధ్యం, భూ సమస్యలు, పింఛన్లు వంటి సమస్యలను ఒకటి రెండు రోజుల్లో పరిష్కరించాలన్నారు. ఆర్థికపరమైన రోడ్లు, కాలువల నిర్మాణాలు, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదిక సమర్పించాలన్నారు. నగరపాలక అధికారులు సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్నారని.. ఇదే స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కరించాలన్నారు. బుధవారం నాటి కార్యక్రమంలో 164 వినతులు అందాయి. వీటిని ఆన్ లైన్ ద్వారా సంబంధిత శాఖలకు పంపించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, తహశీల్దార్లు జయంతి, లోకేశ్వరీ, ఎంహెచ్వో డా. లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, నియోజకవర్గ అధికారులు పాల్గొన్నారు.

# పన్నులు చెల్లింపు దారులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు

**పన్నులు చెల్లించి.. 50శాతం వడ్డీ రాయితీ పొందండి.**

**గతంలో ఎన్నడూ లేనివిధంగా పన్నులు చెల్లించిన వారికి అవకాశం**

**ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



(చిత్తూరు,మార్చ్ 26,మనం న్యూస్): ఆస్తి పన్ను చెల్లింపుదారులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించిందని, నగరపాలక సంస్థ పరిధిలో 2024-25 సంవత్సరానికి సంబంధించిన పన్నులను గడువులోగా చెల్లించిన వారికి 50 శాతం వడ్డీ రాయితీ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. ప్రజా దర్బార్లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నగరపాలక పరిధిలో భవనాలు, వ్యాపార సముదాయాలు, ఖాళీ స్థలాల యజమానులు 2024-25కు సంబంధించి ఆస్తి పన్నులను 2025, మార్చి 31వ తేదీలోగా చెల్లించి నగరాభివృద్ధికి తమవంతు తోడ్పాటు అందించాలన్నారు. 2024 - 25 కు సంబంధించి ఇదివరకే 2024 ఏప్రిల్ 1వ తేదీ తర్వాత పన్ను చెల్లించిన వారికి ఈ 50శాతం వడ్డీ రాయితీ వర్తిస్తుందన్నారు. రాయితీ సొమ్ములను రాబోయే ఏడాదికి జమ చేస్తున్నట్లు చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వాలు ఇలాంటి అవకాశాన్ని ఇవ్వలేదని.. పన్ను చెల్లింపుదారుల సౌలభ్యం కోసం రాష్ట్రంలోని కూటమి మంచి నిర్ణయం తీసుకుందన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కారణంగా చిత్తూరు నగరపాలక పరిధిలో సుమారు రూ.11 కోట్ల మేర పన్నుదారుకు లబ్ధి చేకూరుతుందన్నారు. మంచి నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ గారికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. సమావేశంలో మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్ పాల్గొన్నారు.

# శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



తిరుపతి(టీటీడి),మార్చి25,మనం న్యూస్: తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో మార్చి 27వ తేదీ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఆలయంలో మార్చి 30వ తేదీ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా మార్చి 27వ తేదీ తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 7 నుండి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను ఉదయం 9.30 గంటల నుండి దర్శనానికి అనుమతిస్తారు.

మార్చి 30న ఉగాది ఆస్థానం : శ్రీ గోవిందరాజస్వామి వారి ఆలయంలో మార్చి 30న ఉగాది పర్వదినం సందర్భంగా ఆస్థానం జరుగనుంది.

ఇందులో భాగంగా సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన నిర్వహిస్తారు. సాయంత్రం 4.30 నుండి 6 గంటల వరకు పంచాంగ శ్రవణం, ఉగాది ఆస్థానం జరుగనుంది.

**141 మంది బాలికలకు స్కాలర్షిప్ లు**

# ప్రకటించిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తిరుపతి షోరూము

**మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య చేతుల మీదుగా చెక్కుల పంపిణీ**




మహిళా సాధికారత కోసం తమ దారిఖీకతను బలోపేతం చేస్తూ 140 మంది బాలికలకు 13,04,000 రూపాయలు ప్రభుత్వజూనియర్ కళాశాలలోని బాలికల కోసం విద్యా సాలర్షిప్లను పంపిణీ చేసింది. ఈ ప్రోగ్రాం బాలికల విద్యకు మద్దతు ఇవ్వడంలో మలబార్ గ్రూపు యొక్కనిబద్ధతను నొక్కిచెబుతుంది. ఈ కారక్రమాన్ని బుధవారం 26.03.205 మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూం నందు తిరుపతి మున్సిపల్ కమిషనర్ ఎన్ .మౌర్య, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షో రూమ్ హెడ్ కె.రిజెష్ విద్యార్థులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వజూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లు, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ యొక్క ఇతర మేనేజ్ మెంట్ టీమ్ సభ్యులు, కష్టమర్లు, శ్రేయోభిలాషులు మరియు విదార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు మొదలగువారు పాల్గొనారు. తిరుపతి కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ మహిళల సాధికారత కోసం, బాలికల చదువుల కోసం తమ ఆదాయంలో 5 శాతం స్కాలర్షిప్ రూపంలో బాలికలకు అందజేయడం గొప్ప నిర్ణయం అన్నారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూం యాజమాన్యాన్ని కమిషనర్ అభినందించారు. ప్రతి బాలిక చదువు కోవాలని అన్నారు. తన కాళ్ళ మీద తను నిలబడాలని అన్నారు. ఈ ఏడాది భారతదేశ వాప్తంగా 21,000 మంది బాలికల విద్యకు మద్దతుగా 16 కోట్ల రూపాయలను కేటాయించారు. ఆంధ్ర రాష్ట్రంలోని 142 కళాశాలల్లో చదువుతున్న 1,928 మంది బాలికల విద్యకు మద్దతుగా ఆంధ్ర రాష్ట్రంలో ఈ సాలర్షిప్ కార్యక్రమానికి గాను రూ 1.67 కోట్లు కేటాయించింది. వీరిలో షోరూంకు చెందిన విదార్థులకు స్కాలర్షిప్ లు ప్రభుత్వజూనియర్ కళాశాల లో అందుకున్నారు. మలబార్ గ్రూప్ ప్రారంభించినపటి నుండి, తమ సామాజిక సంక్షేమ కార్యక్రమాల ద్వారా దాక్షా సమిళిత వృద్ధికి బలమైన నిబద్ధతను ప్రదర్శించింది. ఈ ప్రయత్నాలను రూపొందించడానికి మరియు విస్తరించడానికి, 1999 సంవత్సంలో మలబార్ ఛారిటబుల్ ట్రస్ (ఎం సి టి) ప్రారంభించబడింది. మలబార్ గ్రూపు లాభాలలో 5% విద్య ఆరోగ్య సంరక్షణ, పరావరణ పరిరక్షణ మరియు పేదరిక నిరూలన వంటి సామాజిక సేవా కారక్రమాలకు కేటాయిస్తుంది. ముఖంగా సమాజంలో అట్టడుగు వర్గాల సాధికారతపై ప్రతేక దృష్టి సారించింది. 2007లో ప్రారంభించబడిన 'మలబార్ నేషనల్ సాలర్షిప్ ప్రోగ్రామ్' మలబార్ గ్రూపు సామాజిక సేవా కారక్రమాల్లో ఒక ముఖ్యచొరవగా నిలుస్తుంది. ఇపటి వరకు, భారతదేశ వాప్తంగా 95,000 మందికి పైబడి బాలికలకు ఆర్థిక సహాయం అందించడం దాట్టే ఈ కార్యక్రమంలో 60 కోట్ల రూపాయలు వెచ్చించారు. ఆంధ్ర రాష్ట్రంలో 13,700 మంది విదార్థినులకు ఆర్థిక సహాయం అందించడానికి రూ. 6.29 కోట్ల రూపాయిలు వెచించారు. బాలికల విదపై దృష్టి సారించడం దారా, కేవలం వక్తులను మాత్రమే కాకుండా మొత్తం సమాజాన్ని ప్రగతి పథంలో నడిపించమే లక్షంగా పనిచేస్తుంది, భావితరాలకు సామాజిక మరియు ఆర్థిక పురోగతికి సాధనాలు ఉండేలా కృషి చేస్తుంది.

# మదనపల్లె టీడీపీ లో కోవర్టులను ఏరివేస్తాం





**అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే కృషి**

**విస్తృతస్థాయి సమావేశంలో తెలుగు తమ్ముళ్లు**

మదనపల్లె, మార్చి 26, మనం న్యూస్ : మదనపల్లి నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం బుధవారం ఎమ్మెల్యే షాజహాన్ భాషా నివాసం వద్ద నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా పాల్గొన్నారు.నిమ్మనపల్లి,రామసముద్రం,మదనపల్లి మండలాల నుండి పెద్ద సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు తరలివచ్చారు.తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పాటై తొమ్మిది నెలలు కావస్తున్న నేపథ్యంలో కార్యకర్తల కోసం చేపట్టిన కార్యక్రమాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబులు కార్యకర్తల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం ఎన్నో బృహత్తర కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని సమీక్ష సమావేశంలో కార్యకర్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా ఇంకా రాష్ట్రవ్యాప్తంగా వైసిపి దాడులకు పాల్పడడం శోచనీయమన్నారు.మదనపల్లి నియోజకవర్గంలో కొందరు పార్టీలో కోవర్టుగా పనిచేస్తున్నారని అట్టి వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని హెచ్చరించారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా సారథ్యంలో నియోజకవర్గంలో అభివృద్ధితోపాటు సంక్షేమం తీసుకొచ్చి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటారని సూచించారు.ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెండ్ల విద్యాసాగర్, ఆర్.ఎస్ షంషీర్,రాటకొండ మధుబాబు,యర్రబెల్లి వెంకటరమణారెడ్డి,పెద్దసంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ..



(చిత్తూరు,మార్చ్26,మనం న్యూస్) : చిత్తూరు నియోజకవర్గం పరిధిలో పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పంపిణీ చేశారు. బుధవారం చిత్తూరులోని శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆరుగురు లబ్ధిదారులకు రూ.5.34 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్సలు పొంది ఆర్థిక సాయం చేయవలసిందిగా పలువురు లబ్ధిదారులు శాసనసభ్యుల వారి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా.. ముఖ్యమంత్రి కార్యాలయం వీరికి ఆర్థిక సాయం మంజూరు చేసింది. చిత్తూరు రూరల్ మండలం జంగాలపల్లికి చెందిన ఎస్.రమేష్ కు రూ.2.33లక్షలు, వెంకటాపురం చెందిన కేశవులు నాయుడుకు రూ.75వేలు, గుడిపాల మండలం పల్లూరు చెందిన సాయి అఖిల్ రూ.1లక్ష, శ్రీరంగంపల్లికి చెందిన జయచంద్ర నాయుడు రూ.53,734, చిత్తూరు అర్బన్ కు చెందిన వి.నవీన్ కుమార్ కు రూ.52,656, డి.రాజు కు రూ.19,883 చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

**మహిళ నాయకులు, కార్యకర్తలతో ఎ**
**ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సమావేశం.**



(చిత్తూరు,మార్చ్26,మనం న్యూస్) : పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాల్లో మహిళా నాయకులు, కార్యకర్తలు చురుగ్గా పనిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. "కార్యకర్తే అధినేత" కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రజా దర్బార్ లో తెలుగుదేశం పార్టీ మహిళ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వారితో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వార్డుల్లో పార్టీ కార్యక్రమాలు జరుగుతున్న తీరు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక ఆర్థిక ఇబ్బందుల మధ్య ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని.. వీటిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. పార్టీ కార్యక్రమాల్లోనూ మహిళలు చురుగ్గా పాల్గొనాలన్నారు. కుటుంబ సాధికార సభ్యులను (కేఎస్ఎస్) ఎంపిక ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలుంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని, తన దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, మహిళా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, ఇన్చార్జీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలకు హాజరవ్వండి

**జీడి నెల్లూరు ఎమ్మెల్యే థామస్ గారిని**
**ఆహ్వానించిన ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు.**



(గంగాధర నెల్లూరు,మార్చ్26,మనం న్యూస్):-చిత్తూరు నగరంలో ఏప్రిల్ 6 వ తేదీన నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( ఏపీడబ్ల్యూజేఎఫ్ ) చిత్తూరు జిల్లా 4 వ మహాసభలకు గంగాధర నెల్లూరు శాసనసభ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి థామస్ ని ఆహ్వానిస్తున్న ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ, ఏపీడబ్ల్యూజేఎఫ్ గంగాధరనెల్లూరు నియోజకవర్గ కమిటీ ప్రతినిధులు. అదే క్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ థామస్ .

## బలిజకండిగ బెంగళూర్ కు నూతన బస్ సర్వీస్ లు

**ప్రారంభించి బస్ ను నడిపిన ఎంఎల్ఏ**




(గంగాధర నెల్లూరు,మార్చ్ 26,మనం న్యూస్): పాలసముద్రం మండలం రంగాపురం క్రాస్ వద్ద బలిజకండ్రిక టూ బెంగళూరు ఇట్టుమడుగు కు రెండు బస్సు సర్వీసులను జెండా ఊపి ప్రారంభించిన ప్రభుత్వ విప్ మరియు జీడి నెల్లూరు శాసనసభ్యులు(ఎమ్మెల్యే) డాక్టర్ వి ఎం థామస్ గారు

## చౌడేపల్లి హెచ్ డీటీగా నందిని దేవి



చౌడేపల్లి మార్చ్ 26 మనం న్యూస్: చౌడేపల్లి మండల హెచ్ డిటి గా నందిని దేవి నియమితులయాలు ఈ మేరకు ఆమె బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టారు ఇప్పటివరకు ఆర్ఎస్ డిటిగా ఉన్న మాధవి మెటర్నటి సెలవుపై ఉన్నారు పలమనేరు తాసిల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ గా ఉన్న నందిని దేవి పదోన్నతి పై చౌడేపల్లిగా నియమితులయ్యారు

## పండుగల వేళ ముందస్తుగా జీతాలు చెల్లించండి: వై ఎస్ ఆర్ టీ ఏ డిమాండ్

(చిత్తూరు,మార్చ్22):-మార్చి నెల ఆఖరున హిందూ, ముస్లింల ముఖ్య మైన పండుగలు ఉన్నందున ఉద్యోగ, ఉపాధ్యాయులకు శనివారం 29 తేదీన ముందస్తు గా వేతనాలు చెల్లించాలని వై ఎస్ ఆర్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ట్రెజరర్ వి. రెడ్డి శేఖర్ రెడ్డి ఒక ప్రకటన లో డిమాండ్ చేసారు. ముఖ్యమైన పండుగలు ఈ నెల అఖరులో 30న ఉగాది, 31రంజాన్ లు వచ్చాయని, నూతన వస్త్రాలు కొనుగోలు, ఇతర ఖర్చులుకొరకు ఆర్థికంగా ఇబ్బందులు ఉంటాయి కాబట్టి ఉపాధ్యాయులు తమ కుటుంబ సభ్యులతో పండుగలు సంతోషంగా గడపాలంటే ప్రభుత్వం వేతనాలు చెల్లించి ఆదుకోవాలని కోరారు.

# ప్రవీణ్ కేసుపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి

**ఆంధ్రప్రదేశ్ బిస్సప్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ వై ప్రవీణ్**

తిరుపతి మార్చి 26 మనం న్యూస్: చనిపోయిన దైవ సేవకుల పగడాల ప్రవీణ్ కేసు పై ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఆ కేసు పై దర్యాప్తు జరిపించాలని కోరుతున్నామని ఆంధ్రప్రదేశ్ బిసెప్ట్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ ఆ ప్రకటనలో తెలిపారు. పగడాల ప్రవీణ్ హైదరాబాదు నుండి రాజమండ్రి కి రోడ్డు మార్గం లో ప్రమాదవశాస్తూ మరణించాడు అని చెప్పడం సరికాదని హెల్మెట్ ధరించడం అతనికి ముఖము తల పైన గాయాలు అవ్వడం అనుమానాస్పదంగా ఉందని అక్కడ చూసిన స్థానికులు సైతం అనుమానం వ్యక్తం చేస్తున్నారని కొట్టి చంపి పడేసారని అంటున్నారని కావున రాష్ట్ర ప్రభుత్వం లోతైన దర్యాప్తు చేసి క్రైస్తవులకు న్యాయం చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ వై ప్రవీణ్ కోరుతూ బుధవారం 26/3/25 మధ్యాహ్నం మూడు గంటలకు జరిగిన ఒక ప్రెస్ కాన్ఫరెన్స్ నందు ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ వాస్తవ్యులు ఒక దైవ సేవకులు, డిబేటర్, యూట్యూబర్, అంతర్జాతీయ వర్తమానికులు, క్రైస్తవ నాయకుడు ఆయన పగడాల ప్రవీణ్ హైదరాబాద్ నుండి రాజమండ్రి ప్రయాణం చేస్తూ తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం దివాన్ చెరువు పెట్రోల్ బంక్ దగ్గర అనుమానాస్పద పరిస్థితుల్లో చనిపోయి పడి ఉండడం ఒక సంచలనం. అక్కడ మృతదేహాన్ని చూచినప్పుడు అది ఎవరో చంపేసి అక్కడ పడి వేసినట్లు మా క్రైస్తవ ప్రతినిధులందరూ పదేపదే పోలీసు వారికి విజ్ఞప్తి చేస్తున్న కూడా సరైన స్పందన లేదని అక్కడే మృతదేహం వద్ద ధర్నాలు చేరపడం నిజంగా బాధాకరం.




పోలీసు వారు చెప్పడం ఒక్కడే మోటార్ సైకిల్ పై వెళుతుండగా ఒక కారు ఓవర్టేక్ చేసినప్పుడు పెద్దగా పొగలు వచ్చాయని చెప్పడం తిరిగి ఆ బైక్ మృతదేహం పైన ఉందని చెప్పడం హాస్యాస్పదం. హెల్మెట్ ధరించిన వ్యక్తికి తలకి గాయం కావడం ముఖం మీద ఎవరో కొట్టినట్లు ఆనవాళ్లు ఉండడం పట్ల అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

అన్నిటికీ మించి గత నెలరోజుల క్రితం వారే స్వయంగా రిలీజ్ చేసిన ఒక వీడియోలో ఆయనకి ప్రాణహాని ఉన్నట్లు స్వయంగా ఆయనే వివరించడం అనేక సందేహాలకు తావిస్తోంది. ఆయన కూడా దీనిపై హైదరాబాదు పోలీసుల్ని ఆశ్రయించడం జరిగింది. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి దీనిపై తగు లోతైన విచారణ జరపవలసిందిగా ఈ క్రైస్తవ సమాజానికి నిజా నిజాలు బయటికి తీయవలసిందిగా బిషప్ కౌన్సిల్ తరఫున డిమాండ్ చేస్తున్నాం. అలాగే ప్రవీణ్ పగడాల వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతున్నాము అని తెలిపారు.

# నీటి ఎద్దడి నివారణకు చర్యలు



వెదురుకుప్పం: మనం న్యూస్ మార్చి 26 : వెదురు కుప్పం మండల గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు ఆర్డబ్ల్యూస్ ఏఈ గాయత్రి తెలిపారు. వేసవిలో నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలుగా గ్రామాల్లో తాగునీటి కొరతను నివారించేందుకు కొత్తగా బోర్లు వేస్తున్నట్లు చెప్పారు. ఎంపీపీ నిధుల ద్వారా తాగునీటి కొరతను నివారిస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో నీటి సమస్యను గుర్తించి ఎంపీపీ నాగరాణి దృష్టికి తీసుకెళ్లడంతో ఆమె వెంటనే స్పందించి నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. దీంతో ఆర్డబ్ల్యూస్ అధికారులు నీటి కొరత ఉన్న గ్రామాల్లో జియాలజిస్ట్ ద్వారా బోరు పాయింట్లను గుర్తించి తక్షణమే బోర్లు వేసేందుకు చొరవ తీసుకున్నారు. ఈక్రమంలో మండలంలోని ఆళ్లమడుగు ఎస్సీ కాలనీ, 1 తార్లజైలు, తిరుమలయ్యపల్లె పంచాయతీలోని బాలుపల్లె, పెద్దపోటులేను ఆదిఆంధ్ర వాడ, పచ్చికాపల్లం లేఅవుట్ లో కొత్తగా బోర్లు వేస్తున్నట్లు ప్రకటించారు. ఈమేరకు ఆళ్లమడుగు ఎస్సీకాలనీ, తార్లజైలు సమీపంలో వేసిన బోర్లలో నీరు పుష్కలంగా రావడంతో గ్రామస్తులు హర్ష వ్యక్తం చేస్తున్నారు. తార్లజైలు సమీపంలోని పాలమడుగు గ్రామంలో ఇప్పటి వరకూ బోరు లేక గ్రామస్తులు అవస్థలు పడడంతో ఎంపీటీసీ మురళీ రెడ్డి సమస్యను ఎంపీపీ దృష్టికి తీసుకెళ్లి నీటి వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు తోకల మురళీరెడ్డి (పెరుమాళ్లపల్లె), రమణమ్మ( ఆశ్రమడుగు), సర్పంచ్ భారతి, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు కామసాని పద్మనాభ రెడ్డి, నాయకులు వాసుదేవరెడ్డి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక సర్పంచ్ భారతి పద్మనాభ రెడ్డి ఎన్నడూ లేని విధంగా మా గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నారని నీటి సమస్య తెలుసుకొని వెంటనే పరిష్కరించడం జరిగింది. సర్పంచి భారతి కి, పార్టీ అధ్యక్షులు పద్మనాభరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎక్స్ ఎంపీటీసీ ఎర్రయ్య, మార్కు కొండయ్య, జయరామయ్య, రాజశేఖర్, రాజేష్, సుమతి, కృష్ణయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పల్లి. తగ్గువారి పల్లి. హాస్టల్లో గ్రామస్తులకు న్యాయ విజ్ఞాన సదస్సు

**బాల బాలికలకు గ్రామస్తులకు అవగాహన.**






బంగారుపాళ్యం మార్చి 26 మనం న్యూస్. చిత్తూరు జిల్లా బంగారుపాలి మండలంలోని బుధవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో సంక్రాంతి పల్లి. తగ్గ వారి పల్లి గ్రామపంచాయతీ పరిధిలో బాలికల వసతి గృహంలో చిత్తూరు న్యాయవాది ఎన్. శ్రీనివాసరావు. చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో ప్రతి ఒక్క విషయం తెలుసుకొని గ్రామంలో ఎలా ఉండాలి. ఎలా మాట్లాడాలి. 18. నిండిన వారికి బాలికలకు. 21. 21 సంవత్సరం నిండిన వారికి పురుషులకు. వివాహం చేయాలని అన్నారు. అలాగే దివ్య చక్రవాహంలో వెళ్లే వారికి జాగ్రత్తగా. డ్రైవింగ్ చేయాలని అన్నారు.. బాల బాలికలు బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకుని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని న్యాయ విజ్ఞాన సదస్సులో హాస్టల్ విద్యార్థులకు తె లి య ం జే శా ర ం. అనంతరం పి ఆర్ ఎల్. సివిల్ జడ్జి ఎం వి ఎన్ పద్మజ. మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్క విషయం గ్రామస్తులు బాల బాలికలు తెలుసుకొని మహిళ చట్టాల గురించి. వాసవి గృహాల వద్ద మహిళా చట్టాల గురించి. పిల్లలు కు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎవరైనా తప్పు చేస్తే వారికి శిక్ష తప్పదని అన్నారు. ప్రతి ఒకరు మహిళ చట్టాలు. గ్రామాల్లో పాటించే విధంగా చేయాలని అన్నారు. అనంతరం బాల బాలికలు బాగా చదివి కింద స్థాయి నుండి పైసాకి వేదిక విధముగా చూడాలని అన్నారు.. చదువుతోపాటు ఆటపాటలు కూడా నేర్చుకుని ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. ఏది ఐ. డి ఐ ఎస్ టి. జే యు డి జే ఈ. బి బాబు నాయక్ మాట్లాడుతూ గ్రామములో ప్రతి ఒక్కరూ న్యాయ విజ్ఞాన సదస్సు ప్రతి ఒక్కరికి తెలియజేసి మహిళ చట్టాల గురించి. అన్నారు. సంక్రాంతి పల్లి సర్పంచి రమేష. ఉమాపతి. తగ్గువారిపల్లి మహిళ హాస్టల్ వార్డెన్ గీత. విఆర్వోలు భవిత. రామకృష్ణ. పలువురు గ్రామస్తులు బాలికలు పాల్గొన్నారు.

# కలెక్టర్లు పోటీతత్వంతో పనిచేయాలి





**సృజనాత్మక ఆలోచనలు చేయండి**

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలు**

(చిత్తూరు,మార్చ్26,మనం న్యూస్):-జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సూచనలు చేశారు. ప్రతి కలెక్టర్ ఇతరులతో పోటీ పడి పనిచేయాలని, సృజనాత్మకంగా ఆలోచించి పాలన సాగించాలని సీఎం దిశానిర్దేశం చేశారు. జోన్-4లోని ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల కలెక్టర్లు సమర్పించిన నివేదికపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. వచ్చే సమావేశం నాటికి కలెక్టర్ల పనితీరులో మార్పు రావాలని సూచించారు. వృద్ధి రేటు సాధించడంతోపాటు తలసరి ఆదాయం పెంచుకునేందుకు ఏం చేయాలనే విషయాలను కలెక్టర్లు సూచించాలని సీఎం చెప్పారు. ముఖ్యంగా పాడి పరిశ్రమతోపాటు ఉద్యానవన పంటల సాగుపై రైతులను ప్రోత్సహించాలన్నారు. రాయలసీమను హర్టీకల్చరల్ హబ్ గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. పాడి ద్వారా రైతులకు ఉపాధి కల్పించాలని, ప్రతి పాడి రైతుకు కనీసం రెండు పశువులు ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. పాడి పశువుల మేతకు జాతీయ ఉపాధి హామీ పథకం నిధులను వాడుకోవాలని సూచించారు.కరువు వచ్చినా పాడి రైతుల ఉపాధికి ఢోకా ఉండదని, పాడి వృద్ధి చెందితే కూలీలకు ఉపాధి కూడా లభిస్తుందని సీఎం వివరించారు.

**తిరుపతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్**

తిరుపతిలో ఏర్పాటు చేయనున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కు త్వరితగతిన భూమి, భవనాలను సేకరించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఈ కేంద్రాల ద్వారా వృత్తి నిపుణులను తయారు చేయాలని సీఎం సూచించారు. రాష్ట్రంలోని ఉన్న ప్రధాన విద్యాలయాలు, వర్సిటీలను నోడల్ కేంద్రాలుగా వినియోగించుకోవాలని సూచించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్స్ ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవసరమైన వృత్తి నిపుణులను తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ కల్పించుకుని జపాన్, జర్మనీ దేశాల్లో హెూమ్ కేర్ నర్సులకు శిక్షణ ఇస్తున్నామని సీఎం చంద్రబాబుకు వివరించారు.

**175 నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు నిర్వహించాలి**

రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పనకు ప్రతి నెలా క్రమం తప్పకుండా జాబ్ మేళాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. 175 నియోజకవర్గాల్లోనూ తప్పనిసరిగా జాబ్ మేళాలు నిర్వహించాలని, మూడు నెలల తర్వాత జరిగే కలెక్టర్ల సమావేశంలో దీనిపై పురోగతి చెప్పాలని సీఎం కలెక్టర్లకు సూచించారు. ప్రైవేటు కంపెనీలు, సంస్థల్లో ఉద్యోగాల కోసం యువతకు ఆన్ లైన్, ఆఫ్ లైన్ శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**మచ్చలేని మామిడితో రైతులకు ఆదాయం**

ఉద్యాన పంటలకు కేంద్రమైన రాయలసీమలో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. అన్నమయ్య జిల్లాలో మామిడి పండ్లకు కవర్లు కట్టడం వల్ల మంచి దిగుబడి రావడంతోపాటు రైతులకు లాభాలు వస్తున్నాయని ఆ జిల్లా కలెక్టర్ ప్రస్తావించడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. మచ్చలేని మామిడి పండ్ల వల్ల రైతులు అధిక ఆదాయం సంపాదిస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందని, రైతులకు సబ్సిడీపై కవర్లను అందజేయాలని సూచించారు. ఎకరా తోడలో మామిడి రైతులకు కవర్లు పంపిణీకి సుమారు రూ.24 వేల ఖర్చు అవుతుందని అధికారులు వివరించగా, 50 శాతం రాయితీ ఇవ్వాలని అక్కడికక్కడే నిర్ణయం తీసుకున్నారు.

**తొమ్మిది నెలల్లో ఎలా ఉందంటే..**

ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత జోన్-4 పరిధిలోకి వచ్చిన జిల్లాల వృద్ధి రేటుపై సమీక్షించారు. జోన్-4లోని ఐదు జిల్లాల్లో ప్రకాశం జిల్లా వెనకబడిందని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. రాష్ట్ర వృద్ధి రేటు 12.02 కన్నా ప్రకాశం జిల్లా వెనకబడిందని, ఆ జిల్లా వృద్ధి రేటు గత తొమ్మిది నెలల్లో కేవలం 10.46 శాతంగా ఉందని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ జోన్ లో శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వృద్ధి రేటు బాగుందని ప్రశంసించారు. ఆ జిల్లా 14.45 శాతం వృద్ధి సాధించగా, అన్నమయ్య జిల్లా 13.22 శాతం ఆ తర్వాత చిత్తూరు, తిరుపతి జిల్లాలు నిలిచాయని చెప్పారు.

**జిల్లాల్లో ప్రధాన సమస్యల పరిష్కారానికి హామీ**

కలెక్టర్ల సదస్సులో ఆయా జిల్లాల కలెక్టర్లు సమర్పించిన ప్రతిపాదనలపై సీఎం సానుకూలంగా స్పందించారు. ప్రకాశం జిల్లాకు సాగునీరు అందించే వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామని తెలిపారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతానికి సురక్షిత మంచినీటిని పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. ఒంగోలులో ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా నెల్లూరు జిల్లాలోని కోవూరు షుగర్ ఫ్యాక్టరీపై త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. చిత్తూరు జిల్లాకు ప్రధాన సమస్యగా మారిన కోతులు, ఏనుగుల సమస్యను నివారించేలా పనిచేస్తామన్నారు. కోతులకు కుటుంబ నియంత్రణ ఇంజక్షన్లు ఇవ్వాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలోని పలమనేరు నియోజకవరా ్గనికి గండికోట నుంచి మంచినీటిని సరఫరా చేస్తామన్నారు. ఏడు సాగునీటి పథకాలను పూర్తి చేస్తామని తెలిపారు.

**చిత్తూరులో మ్యాంగో బోర్డు**

రాయలసీమలోని మామిడి పంటలను దృష్టిలో పెట్టుకుని చిత్తూరు జిల్లాలో మామిడి బోర్డు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. అదేవిధంగా కుప్పంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు తగిన నిర్ణయం తీసుకోవాలని సీఎం సూచించారు. తిరుపతికి మంచినీటి సమస్య పరిష్కరించేలా మల్లెమడుగు, బాలాజీ రిజర్వాయర్లను నిర్మిస్తామని చెప్పారు.

**డివైన్ ప్లేస్ గా తిరుపతి**

తిరుపతిని డివైన్ డెస్టినేషన్ గా మార్చాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఆధ్యాత్మికంగా తిరుపతికి ఉన్న ప్రాధాన్యం దృష్ట్యా చాలా మంది తిరుపతిలో స్థిరపడాలని చూస్తున్నారని, అందుకోసం తగిన ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. తిరుపతిలో కల్యాణమండపాలు, హెూటళ్లు నిర్మించాలని సీఎం సూచించారు.

## హెూమ్ కంపోస్టింగ్ పై ప్రజలకు అవగాహన కల్పించండి.

**కమిషనర్ ఎన్.మౌర్య**



ఇంటి నుండి ఉత్పత్తి అయ్యే చెత్తతో ఎరువు తయారు చేసుకుని (హెూంకంపోస్టింగ్) మొక్కలకు వినియోగించుకునే విధానంపై ప్రజల్లో ఆవాహన పెంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం నగరంలో ఖాదీ కాలని, రైల్వే స్టేషన్, ఆటో నగర్ తదితర ప్రాంతాల్లో హెల్త్, ఇంజినీరింగ్, ప్లానింగ్ అధికారులతో కలసి కమిషనర్ పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎవరి ఇంటి వద్ద ఉత్పత్తి అయ్యే చెత్తను వారే ఎరువుగా చేసే మొక్కలకు వినియోగించుకునేలా హెూమ్ కంపోస్టు పై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. వీధుల్లో, కాలువల్లో చెత్త వేయకుండా చూడాలని, అలా ఎవరైనా చేస్తే జరిమానాలు విధించాలని అధికారులను ఆదేశించారు. భూగర్భ డ్రైనేజీ కాలువలు బ్లాక్ కాకుండా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ లు రమణ, మధు, ఏసిపి లు బాలాజి, మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు, తదితరులు ఉన్నారు.

## జోన్ల వారీగా వీధి విక్రయదారులు వ్యాపారాలు చేసుకోవాలి.

**కమిషనర్ ఎన్.మౌర్య**



నగరంలో వీధి విక్రయదారులు కొరకు కేటాయించిన జొన్లలో వ్యాపారాలు చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ ఎన్.మౌర్య అధ్యక్షతన వీధి విక్రయదారుల టౌన్ వెండింగ్ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తిరుపతి నగరంలో వెండింగ్ జోన్స్ %-% గ్రీన్ జోన్స్, అంబర్ జోన్స్, రెడ్ జోన్స్ గా విభజించామని, కమిటీ మెంబర్స్ సమక్షంలో టౌన్ మ్యాప్ తయారు చేయడం జరిగిందని అన్నారు. దీని ప్రకారమే గ్రీన్ జోన్స్ ఉన్న దగ్గర ఎల్లవేళల వ్యాపారాలు నిర్వహించవచ్చని, అంబర్ జోన్స్ (రిస్ట్రిక్టెడ్ జోన్స్) నందు ఉదయం 6.00 నుండి 8.00 వరకు సాయంత్రం 6.00 నుండి 10.00 గంటల వరకు వ్యాపారం చేసుకోవచ్చని, రెడ్ జోన్స్ లో పూర్తిగా వ్యాపార%శీ% చేయకూడదని అన్నారు. వీధి వ్యాపారులు జోన్స్ విధానంలో వ్యాపారాలు చేయుటకు సమ్మతిస్తూ, తమకు ఫుడ్ స్ట్రీట్ ని ఏర్పాటు చేయవలసినదిగా కమిషనర్ ను కోరారు. 15 రోజుల తరువాత వీధి విక్రయ దారులకు రి-సర్వే నిర్వహించి అర్హులైన వీధి విక్రయ దారులకు జోన్స్ అలాట్ చేసి వారికి గుర్తింపు కార్డులను మరియు వెండింగ్ సర్టిఫికేట్లను మంజూరు చేస్తామని కమిషనర్ తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో వీధి విక్రయదారులు పాల్గొని నగరానికి ప్రథమ స్థానం వచ్చేలా సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, డీసీపీ మహా పాత్ర, స్టాండింగ్ కమిటీ మెంబర్ దినకర్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ట్రాఫిక్ డిఎస్పీ రామకృష్ణ, ఏసిపి బాలాజీ, మెప్మా సి.ఎం.ఎం.లు కృష్ణవేణి, సోమ కుమార్, గాయత్రి, వీధి విక్రయదారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటా..ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం. థామస్..

**ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే థామస్**



ఎస్ఆర్ పురం మార్చి 26 (మనం న్యూస్).. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎప్పుడూ ముందుంటానని జీడీనెల్లూరు ఎమ్మెల్యే థామస్ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాల యంలో నిర్వహించిన ప్రజావేదికలో ఆయన ముఖ్య అతిదిగా హాజరై ప్రజలనుంచి అర్జీలు స్వీకరించారు. మండలంలో ని మంగుంట పంచాయతీ ఎస్సీ కాలనీలో 1993 లో ఇచ్చిన ఇంటి స్థలాలకి ఇంతవరకు పట్టాలు ఇవ్వక పోవడం వలన ఈరోజు జరిగిన ఎస్ఆర్ పురం మండలంలో గ్రీవెన్స్ డే లో మా గ్రామంలో ఉన్న ఇళ్ల స్థలాలకి పట్టాలి ఇప్పించాలని జనసేన పార్టీ ఎస్ఆర్ పురం మండల ఉపాధ్యక్షులు కంజేరి చంద్రశేఖర్ అర్జీ ఇవ్వడం జరిగింది,పంచాయతీ రెవెన్యూలో డీకేటీ పట్టాలు బయటివాళ్లకు ఇవ్వెదని ఈ సమస్యలను పరిష్కరించాలని తహసీల్దారుకు ఎమ్మెల్యే సూచించారు. మొత్తం 160 ఆర్జీలు వచ్చాయి. శాఖలవారీగా రెవెన్యూకు , పంచాయతీ రాజ్కు 45, ఇరిగేషన్కు 4, ఆరడబ్ల్యూఎస్కు ఆర్జీలు చొప్పున వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ మురళి, తాసిల్దార్ లోకనాథం పెళ్లై, టిడిపి మండల అధ్యక్షులు గంధమనేని జయశంకర్ నాయుడు, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండయ్య, బూత్ కన్వీనర్ ఢిల్లీ , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేణుగోపాలరావు





కాణిపాకం మార్చ్ 26 మనం న్యూస్ శ్రీ స్వామివారిని దర్శించు కున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు శ్రీ వేణుగోపాలరావు గారు, స్వామివారిని దర్శించు కున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం అందజేసిన టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, ఈ కార్యక్రమంలో కాణిపాకం ఎస్.ఐ ధరణిధర తదితరులు ఉన్నారు.

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంల గో సంరక్షణ ట్రస్టుకు ఒక లక్ష 16 రూపాయలు విరాళంశ్రీ స్వామి వారి దేవస్థానం గో సంరక్షణ ట్రస్ట్ విరాళం - 1,01,116/- రూపాయలు, (చెక్కు) దాత - శ్రీ కళీచరణ్ బస్వా గారు, బెంగళూరు వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు అందజేసిన దేవస్థానం ఈవో శ్రీ పెంచల కిషోర్ గారు, ఏ ఈ ఓ మాధవరెడ్డి, సిఎఫ్ఓ నాగేశ్వరరావు, సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.



## పోషణ బి పడాయి బి శిక్షణ కార్యక్రమం

కుప్పం మార్చి 26 మనం న్యూస్: ప్రభుత్వము వారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "పోషణ్ భీ – పడాయి భీ" శిక్షణా కార్యక్రమాన్ని సి.డి.పి.ఓ ఐ.సి.డి.యస్. ప్రాజెక్ట్ కుప్పం వారి అధ్వర్యంలో మూడు రోజులపాటు25 వతేది నుండి 27 తేదీవరకూ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కుప్పం మరియు గుడుపల్లి మండలాల అంగన్వాడి కార్యకర్తలకు బరువు తక్కువ ఉన్న పిల్లలకు ఏవిధంగా ఆహారాన్ని అందించి వారిని సాధారణ స్థాయికి తిసుకోనిరావాలి అనే అంశం మీద, మరియు ఆట, పాట మరియు కథల ద్వారా పిల్లలకు వివిధ నైపుణ్యాభివృద్ధి ఎలా సాధించాలి అనే అంశాలపై పూర్తి అవగాహన కల్పించేవిధంగా శిక్షణ ఇవ్వడం జరిగింది. మరియు పిల్లలకు జాతీయ విద్యా విధానాలు నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ లో భాగంగా 3 సం. లోపు పిల్లలకు "నవచేత్న" మరియు 3 సం నుంచి 6 సం. లోపు పిల్లలకు "ఆదార్శిల" పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాల గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుప్పం ప్రాజెక్ట్ సంబంధిత అంగన్వాడి కార్యకర్తలు అందరూ పాల్గొని ఈ ప్రత్యేక శిక్షణా కార్యక్రమం పట్ల తమ సంతృప్తిని వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.యస్. ప్రాజెక్ట్ కుప్పం సి.డి.పి.ఓ. శ్రీమతి యం. చంద్రకళ మరియు సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రెస్ క్లబ్ ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్..



ఎస్ఆర్ పురం మార్చి 26 (మనం న్యూస్).. మండలంలోని నూతనంగా ప్రెస్ క్లబ్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ ఘనంగా ప్రారంభించారు.. ఏపీజే డబ్ల్యు యూనియన్ ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు లోకనాథం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫోర్త్ ఎస్టేట్ మీడియా గా ప్రజలకు ఎప్పుడు అండగా ఉండాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుండయ్య, తిరుమల, జయప్రకాష్, వినోద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సందర్భంగా రామకుప్పం గ్రామానికి బయట వారికి నిషేధం ఆంక్షలు

**డిఎస్పీ పార్థసారథి**

కుప్పం మార్చి 26మనం న్యూస్: రామకుప్పం మండలం సంబంధించిమండల ప్రజా పరిషత్ ఆఫీసు నందు 27వతేది ఎంపీ పి మరియు వైస్ ఎంపీ పి ఎన్నికలు నిర్వహిస్తునందున అలాగే కుప్పం సబ్–డివిజన్ పరిధిలో 34 పోలీసు యాక్ట్ అమలులో ఉన్నందున సదరు రామకుప్పం గ్రామమునకు ఆ గ్రామ సంబంధిత వ్యక్తులు మరియు ఓటింగ్ లో పాల్గొననున్న ఎంపీటీసీ లకు మాత్రమే ప్రవేశం కలదు, బయట వ్యక్తులు ఎవరు కూడా సదరురామకుప్పం గ్రామమునకు ప్రవేశం నిషేదించడం అయినది. కావున ప్రజలందరూదీనిని గుర్తించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా పోలీసు వారికి సహకరించవలెనని మనవి. అట్లు ఎవరైనారామకుప్పం గ్రామానికివచ్చి అక్కడి ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టి ఎన్నికలు సజావుగాజరగనీయకుండా ప్రయత్నించినచో, అట్టి వారిపై చట్ట రీత్యాకరినచర్యలుతీసుకొనబడునని డిఎస్పీ పార్థసారథి తెలిపారు,

## కుప్పంలో 30 వరకు పోలీస్ యాక్ట్

**డిఎస్పి పార్థసారథి**



కుప్పం మార్చి 26 మనం న్యూస్: శాంతిభద్రతలు పరిరక్షణలో భాగంలో, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చిత్తూరు జిల్లా ఎస్పి మణి కంఠచెందోలు, ఐ పి ఎస్ గారి అదేశాలు మేరకు కుప్పం పోలీసు సబ్ డివిజన్ పరిధిలో మార్చి నెల 01వ తేది నుండి 31 వ తేది వరకు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ కు సంబందపడిన నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయనికుప్పండిఎస్పి పార్థసారది తెలిపారుముందస్తుఅనుమతి లేకుండాసభలు, సమావేశాలు ఊరేగింపులు నిర్వహించకూడదన్నారు. సబ్ డివిజన్ పరిధిలోఉన్న 4 పోలీస్ స్టేషన్లుకుప్పం అర్బన్ ,గుడుపల్లి రాళ్ళబుదుగూరు ,రామకుప్పం పోలీస్ స్టేషన్ల పరిధిలోసెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందన్నారు. అనుమతి లేకుండాసభలు, సమావేశాలు మరియు ఎలాంటిర్యాలీలుజరపకూడదన్నారు,అలా జరపాలనుకున్న నేపథ్యంలో ముందస్తుఅనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రజల యొక్క శాంతి భద్రతలపరిరక్షణ కోసం తీసుకున్న నిర్ణయం కావున అందరూ సహకరించాలన్ని డి ఎస్సి తెలిపారు.

## సారా రహిత సమాజ మే ముఖ్య లక్ష్యం.



గుడిపాల. మార్చి 26 మనం న్యూస్ సారా రహిత సమాజ ముఖ్య లక్ష్యమని తహసిల్దార్ జయంతి అన్నారు బుధవారం ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో చిత్తపార గ్రామంలో నాటు సారా తయారీ విక్రయాలు నాటు తాగడం వలన కలిగే అనార్థాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా తహసిల్దార్ జయంతి మాట్లాడుతూ నాటు సారా వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని ప్రజలు నాటు సారా తయారిని పూర్తిగా మానుకొని జీవనం సాగించాలన్నారు నాటు సారాను పూర్తిగా మానుకుంటే ప్రభుత్వమే వారికి జీవనోపాధి కల్పిస్తుందన్నారు ఎవరైనా నాటు సారా తయారు చేసినట్లయితే సమాచారం అందించాలన్నారు కార్యక్రమంలో ఆర్ఐ రమా సాయి విఆర్ఓ కుమార్ ఎక్సైజ్ శాఖ పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు

## 20రోజుల్లో వరుసగా మూడోసారి నిప్పు.

**మరొక్కసారి ఉలిక్కిపడ్డ రామసముద్రం**



రామసముద్రం,మార్చి 26,మనం న్యూస్: వరుసగా మూడోసారి నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు.రామసముద్రం పంచాయతీ గుంతలపేటలో చిన్న భూవివాదంతో మొదలైన చిచ్చు,గడిచిన 20 రోజులు నుండి బుధవారం వరకు మూడోసార్లు గుర్తు తెలియని వ్యక్తులు మొదటగా శ్రీనివాసులు కు చెందిన గడ్డివామికి, రెండవసారి మండల టిడిపి అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ ఇన్నోవా కారుకు నిప్పు, బుధవారం భరత్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి కి చెందిన రేకులు షెడ్డుకు నిప్పు పెట్టడం జరిగింది.ఇలా ఒకే చోట 100 మీటర్ల దూరంలోనే 20 రోజుల వ్యవధిలో మూడో సారి నిప్పు పెట్టడం జరిగింది.ఈ విషయం మధనపల్లె నియోజకవర్గం ఎమ్మెల్యే షాజహాన్ బాషా కూడా, గడ్డివాము , ఇన్నోవా కారుకు నిప్పు పెట్టిన తర్వాత విజయ్ కుమార్ గౌడ్ నివాసం చేరుకుని ఆయనను పరామర్శించి , సంభందించిన రెవెన్యూ అధికారులు ను, పోలీస్ అధికారులకు దుండగులను పట్టుకొని చట్టప్రకారమైన చర్యలు తీసుకొని శిక్షించాలని అధికారులకు ఆదేశాలు జారీచేసి తప్పు చేసిన ఎంతటి వారైనా సరే శిక్ష పడాల్సిందేనని తెలిపారు.బుధవారం షెడ్డుకు పెట్టిన నిప్పులో,ఒక వ్యవసాయ ట్రిల్లర్,ఒక ద్విచక్ర వాహనం ,టమాటా తోట పంటకు నాటే కట్టెలు దాదాపు 6 వేల కట్టెలు 1 లక్షా 50 వేల విలువ, మల్చింగ్ పేపర్ 800 మీటర్లు,వ్యవసాయానికి మందులు పిచికారి చేసే మిషన్ పైపు, క్రిమిసంహారక మందులు, మూడెకరాల మామిడితోట కూడా అగ్నికి ఆహుతి అయిందని నష్టం కూడా అంచనాలకు మించి లక్షల్లో అగ్నికి ఆహుతైందని సమాచారం.ఈ విషయం తెలుసుకున్న మధనపల్లె రూరల్ సీఐ సత్యనారాయణ హుటా హుటిన సంగటనా స్థలం చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.సమాచారం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది వచ్చేలోపు పూర్తిగా అగ్నికి ఆహుతైంది.ఇలా ఇరవై రోజుల్లో ఒకే చోట మూడు సార్లు నిప్పు పెట్టడంతో రామసముద్రం పంచాయతీ ప్రజల్లో భయాందోళనలు మొదలయ్యాయి.ఇక నైనా పోలీస్ శాఖ జాప్యం చేయకుండా, నిప్పు పెట్టిన వాల్లను పట్టుకుని వారిపైన కఠినమైన చర్యలు తీసుకొని,రామసముద్రం పంచాయతీని ప్రశాంత వాతావరణంలో నిలపాలని ప్రజలు అంటున్నారు.

## కుప్పం న్యాయమూర్తిచే విద్యార్థులకు పోక్స్ చట్టం పై అవగాహన సదస్సు




కుప్పం మార్చి 26 మనం న్యూస్: పోక్సో చట్టం పై కుప్పం న్యాయమూర్తి చే విద్యార్థులకు అవగాహన సదస్సు ...లైంగిక నేరాల నుంచి చిన్నారులను రక్షించడానికి పోక్సో చట్టం పటిష్టవంతంగా అమలు చేయాలని అదనపు సివిల్ జడ్జి పి . వరుణ్ తేజ్ అన్నారు. గుడుపల్లె మండలం లోని కే జి బి వీ పాఠశాల మరియు ఏ పి మోడల్ స్కూల్ లో లైంగిక వేధింపుల నివారణ చట్టం పోక్స్ పై న్యాయ విజ్ఞాన సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులను మాయమాటలతో నమ్మించి శ్రేయోభిలాషులుగా, బంధువులుగా, పరిచయస్తులుగా, సన్నిహితులుగా ఉంటూ చెడు చేష్టలకు ప్రయత్నిస్తున్న వారిపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అదే విదంగా లయన్స్ క్లబ్ అడ్వైసర్ %ది% మండల లీగల్ వాలంటీర్ మహేష్ మాట్లాడుతూ సమాజంలో పిల్లలపై అనేక నేరాలు జరుగుతున్నాయని, కొందరు అశ్లీల ప్రయోజనాల కోసం పిల్లలను ఉపయోగిస్తున్నారని చెప్పారు. పిల్లలకు సంబంధించిన అశ్లీల చిత్రాలను చిత్రీకరించినా, వారి వద్ద ఉంచుకుని ఇంకెవరికైనా పంపించినా పోక్సో చట్టం కింద వారిపై కేసు నమోదు చేసి జైలుకు పంపించవచ్చన్నారు. ఈ కార్యక్రమానికి పారా లీగల్ వాలంటీర్ సెల్వం , ప్రిన్సిపాల్ మాధవీ , భువనేశ్వరి , స్కూల్ కమిటీ ఛైర్మన్ రామచంద్రుడు , కోర్ట్ సిబంది రాజా , విద్యార్థులు పాల్గొన్నారు .

## ఎస్సీల భూముల జోలికివస్తే ఊరుకునేది లేదు.

రామసముద్రం,మార్చి 26, మనం న్యూస్: ఎస్సీలు సాగు చేసుకున్న భూమి తంటకు వస్తే



ఊరుకునేది లేదని సమత సైనిక్ అధ్యక్షుడు జయరాజ్ అన్నాడు. బుధవారం మండలంలోని ఎలకపల్లి పంచాయతీ ఎర్నాళ్ళపల్లి గ్రామ సమీపంలో, దాదాపు రెండు తరాల నుండి సాగు చేసుకుని జీవనం సాగిస్తున్న దళిత కుటుంబాలకు అన్యాయం చేసి అగ్రవర్ణాలకి ఆ భూమిని అప్పగించాలని, కొంతమంది అధికారులు, రాజకీయ నాయకులు చూస్తున్నారని తెలిపారు. అలా జరిగితే మా సమత సైనిక్ సంఘం తరపున ఎంతవరకైనా పోరాడుతామని తెలిపారు. అలా అగ్రవర్ణాలకు అప్పగించాలంటే మండలంలో వందల కొద్ది ఎకరాల భూములు ఉన్నాయని కాయకష్టం చేసి అది ఆన్లైన్ ద్వారా పట్టా పొందిన భూమిని రద్దుచేసి అగ్రవర్ణాలకు అప్పగించాలని చూస్తున్న వారు ఎవరైనా సరే ఊరుకునేది లేదని ఈ విషయాన్ని రాష్ట్ర స్థాయినుంచి ,అంది కేంద్రంస్తాయివరకూ కూడా తీసుకువెల్లి మా సంఘాల తరఫున పోరాటం చేస్తామని ఆయన అన్నారు .సంఘం సభ్యులు దళిత భూముల వద్ద నిరసన వ్యక్తం తెలిపారు.ఈనిరసనలో బాలాజీ, నారాయణ, ఆదినారాయణ, వెంకటరమణ,నారాయణమ్మ మరియు దళిత సంఘం నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## స్విమ్స్ కార్మికులకు వేతనాలు పెంచాలి కార్మికులపై వివక్ష వీడాలి

(మొదటి పేజీ తరువాయి)



మూడుసార్లు స్విమ్స్ డైరెక్టర్ కార్యాలయం ఎదుట ఆ ం ద ో ళ న ల ు నిర్వహించినాస్వయంగా డైరెక్టర్ చర్చల్లో పాల్గొని సమస్యలపై హామీ ఇచ్చినా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో తిరుమల తిరుపతి దేవస్థానం పరిపాలన భవనం ముందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని, టీటీడీ స్విమ్స్ సమన్వయంతో కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని లేని పక్షంలో సమ్మెలోకి వెళతామని హెచ్చరించారు. ఇప్పటికైనా టీటీడీ, రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్య పట్ల సానుకూలంగా వ్యవహరించి పరిష్కారం చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. ధర్నా అనంతరం జేఈఓ వీర బ్రహ్మం కు కార్మికుల సమస్యలపై ఆరు మందితో కూడిన సిఐటియు బృందం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించిన జేఈఓ వెంటనే ఈ సమస్యల పట్ల చర్చించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిమ్స్ కార్మికుల యూనియన్ కార్యదర్శి రవి, అధ్యక్షులు సూరి, కోశాధికారి మారి ముత్తు, నాయకులు గోపి, వేలు, వెంకటేష్, విజయలక్ష్మి, సుబ్రహ్మణ్యం, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుడి ఇంట వికసించిన విద్యా కుసుమం

**జవహర్ నవోదయకు ఎంపికైన వేల్పుల హరిణి**



మదనపల్లె, మార్చి 26,మనం న్యూస్: చేనేత కార్మికుడి ఇంట విద్యా కుసుమం వికసించింది.అన్నమయ్య జిల్లా,మదనపల్లి మండలం,కోళ్లబైలు పంచాయతీ,వెంకటేశ్వరపురంలో నివాసం ఉంటున్న వేల్పుల శివప్రసాద్,వేల్పుల శోభ కుమార్తె 6వ తరగతి ప్రవేశాలకై నిర్వహించిన జవహర్ నవోదయ ఎంట్రన్స్ పరీక్ష హాజరైంది.ఇటీవల విడుదలైన ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించి జవహర్ నవోదయ విద్యాలయానికి ఎంపికైంది.ప్రస్తుతం వేల్పుల హరిణి వెంకటేశ్వరపురంలోని ఎంపిపి పాఠశాల నందు చదువుతోంది.ఈ సందర్భంగా హరిణి తల్లిదండ్రులు మాట్లాడుతూ మా కుమార్తె చిన్నతనం నుండి చదువుపై ఎంతో మక్కువ కలిగి ఉండేదన్నారు.తమ కుమార్తె ఆసక్తిని చూసి జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష దరఖాస్తు చేయించామని,అనంతరం శ్రీ వాణిశ్రీ కోచింగ్ సెంటర్ నందు శిక్షణ తీసుకుని,ఎంతో పట్టుదలతో చదివి ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ చూపి జవహర్ నవోదయకు ఎంపిక కావడం గర్వంగా ఉందన్నారు.ఇందుకు సహకరించిన పాఠశాల ఉపాధ్యాయులు,కోచింగ్ సెంటర్ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఇందులో భాగంగా జవహర్ నవోదయకు ఎంపికైన వేల్పుల హరిణిని పలువురు ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరిన్ని ర్యాంకులు సాధించి మదనపల్లి పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



## కార్యదర్శికి ఘన సన్మానం

వెదురు కుప్పం. మనం న్యూస్ మార్చి 26 :వెదురుకుప్పం మండలంలోని కాపు మొండివెంగనపల్లె పంచాయతీ కార్యదర్శి రమేష్ను ఘనంగా సన్మానించారు. గ్రేడ్ 4 కార్యదర్శిగా పదోన్నతి పొందడంతో బుధవారం మాజీ సర్పంచ్ బట్టే. చాణక్య ప్రతాప్, సచివాలయ సిబ్బంది దుశ్శాలువ కప్పి సత్కరించారు. ఈకార్యక్రమంలో బ్రాహ్మణపల్లె వీఆర్ దనశేఖర్, గ్రామకార్యదర్శి ప్రకాష్, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లపుంగనూరుజాతరలో బంగారుపాలెం వైస్ సర్పంచి



**కామరాజు దంపతులు. అమ్మవారు దర్శించుకున్నారు.**

బంగారుపాళ్యం మార్చి 26 మనం న్యూస్: పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలంలోని బుధవారం సాయంత్రంమేజర్ పంచాయతీ చెందిన వైస్ సర్పంచి కామరాజు దంపతులు ఇరువురు గంగమ్మ జాతరలో అమ్మవారికి పూజలు నిర్వహించి. వారి ఇరువురు దర్శించుకున్నారు. అమ్మవారికి పూలమాలలు వేసి బంగారుపాళ్యం పంచాయతీ వైస్ సర్పంచి కామరాజు కుటుంబ సభ్యులతో కలసి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు

## బంగారుపాళ్యంలో 44 గ్రాముల

**బంగారు నగలు చోరీ చేసిన గుర్తుతెలియని వ్యక్తులు**



. బంగారుపాళ్యం మార్చి 26. మనం న్యూస్: చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం లో 22 . 03. 25 వ తేదీ గుడిపాల మండలం, 197 రామాపురం గ్రామానికి చెందిన ఏ. చెంగమ్మ ,వయసు 50 సంవత్సరాలు. (భర్త) సుబ్రహ్మణ్యం ఈమె బంగారుపాలెం మండలం ఊటు వంక గ్రామంలో తన బంధువుల దినాల కోసం చిత్తూరులో ఏపీఎస్ఆర్టీసీ బస్సు ఎక్కి బంగారుపాలెం వచ్చి బస్సులో దిగి తన బ్యాగులో ఉన్న బంగారు నగలు చూడగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు సుమారు 44 గ్రాముల బంగారు నగలు చోరీ చేసినారని గత మూడు రోజుల క్రితం బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. చిత్తూరు బస్టాండ్ నందు ఏపీఎస్ఆర్టీసీ బస్సు ఎక్కి బంగారుపాలెం బస్టాండ్ లో దిగి స్వీట్ స్టాల్ కు వెళ్లి అక్కడ స్వీట్స్ కొనుక్కొని తన పర్సులను చూడగా, పర్సు కనపడకపోయేసరికి భయభ్రాంతులకు గురై సదరు బంగారు పాల్యం పోలీసులను ఆశ్రయించింది. సదరు పిర్యాదు మేరకు బంగారుపాలెం ఏఎస్ఐ మల్లప్ప నాయుడు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

## సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు వివాదస్పద భూమి సర్వే.



రామసముద్రం,మార్చి 26, మనం న్యూస్: సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ ఆదేశాలు మేరకు వివాదాస్పద ప్రభుత్వ భూమిని సర్వే చేయడం జరుగుతుందని డిప్యూటీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ నాయుడు అన్నారు. మండలంలోని ఎలకపల్లి పంచాయతీ ఎర్నాలపల్లి గ్రామ సమీపంలో గత కొన్ని నెలలుగా నెలకొన్న భూ వివాదంపై మండల సర్వేయర్ నాగరాజతో కలిసి, ఈ వివాదాస్పద భూమిని సర్వే చేసి ఈ సర్వే నంబర్లో ఎన్ని ఎకరాల భూమి ఉన్నది ఎంతమందికి పట్టాలు ఇచ్చారు. ఎంత కాలంగా ఎవరెవరు సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారని, చుట్టుపక్కల ఉన్న రైతులను అడిగి తెలుసుకుని, సంబంధించిన భూమిని సర్వే